---

హలో అంటూ పిలిచి కల్లోలం కలిగించి, ఇల్లా రప్పించావే నన్నాకర్షించి, అందుకునీదే పూచీ....

ఎందుకు నీతో పేచి... / ఇచ్చేదేదో ఇచ్చె.. / వచ్చె నాతో రాజి...

కోలకంటి చూపా.. కొత్తయేటి చేప... / పూలవింటి తూప పాలవబ్బ తాప... / బెదరకె పాపా.. / వదలని కైపా...

నువుకనపడి కలవరపడి తెగయగసిన మగమనసిది వాలిందే నీపై ఎగిరొచ్చి... / నేనేగా ఆపా ఎగిరొచ్చి...

కీడెంచి మేలెంచి హలో అంటూ పిలిచి కల్లోలం కలిగించి, ఇల్లా రప్పించావే నన్నాకర్షించి...

ఆరాతీసేవాళ్ళు పారాగాసేవాళ్ళు దారంతా ఉంటారు ఔరా జాగర్త.. ఎందరిని మారుస్తాం...

ఇంద్రజాలం చేస్తాం... / తిమ్మిని మోమ్మిని చేద్దాం... / మన్మద మంత్రం వేద్దాం...

రేయిలాంటి మైకం... తప్పుకొని ఉందా... / మాయదారి లోకం కంటపడనందా... /

మన ఏకాంతం... / మనకే సొంతం....

అష్టదిక్కులన్ని దుష్టశక్తులల్లె కట్ట కట్టుకొచ్చి చుట్టుముట్టుకొంటే... యుదానికి సిద్ధం అనకుందాం....

పద్నాలుగు లోకాలను మొత్తం..

ముద్దుల్లో ముంచేద్దం, ఆరాతీసేవాళ్ళు పారాగాసేవాళ్ళు దారంతా ఉంటారు ఔరా జాగర్త..

పిల్లకు నిల్లోకొస్తే కట్టేదెప్పుడంట, పిల్లికి మెడలో గంట కట్టేదెవరంట చప్పున చెప్పవె చిట్టి..

చంపకు ఊదరగొట్టి / దగ్గెర దగ్గెరఉండి / తగ్గదు బాదరబంది..

ఆవురావురంది.. ఆకలాగనంది... / హోరిలిక్కు ఉంది.. అంటుకోకు అంది.. / తట్టుకోడమెల్లా... /

ముట్టుకుంటె డిల్లా... /

విస్తరాకునిండా విస్తరించి ఉన్న విందు చూసి కూడ పస్తు ఉండమని ఎవ్వరి శాసించిన పాపం...

ఎవ్వరిపై చూపిస్తాం కోపం... / ఐనా పెడతా శాపం... హలో అంటూ పిలిచి కల్లోలం కలిగించి, ఇల్లా రప్పించావే

నన్నాకర్షించి, అందుకునీదే పూచీ.... / ఎందుకు నీతో పేచి... / ఇచ్చేదేదో ఇచ్చె.. / వచ్చె నాతో రాజి...

కోలకంటి చూపా.. కొత్తయేటి చేప... / పూలవింటి తూప పాలవబ్బ తాప... / బెదరకె పాపా.. / వదలని కైపా...

www.telugulyrics.org



Contributed By: xxxxxxxxxxxxxx

నువుకనపడి కలవరపడి తెగయగసిన మగమనసిది వాలిందే నీపై ఎగిరొచ్చి... / నేనేగా ఆపా ఎగిరొచ్చి...

కీడెంచి మేలెంచి హలో అంటూ పిలిచి కల్లోలం కలిగించి, ఇల్లా రప్పించావె నన్నాకర్షించి...

www.telugulyrics.org